

మదనపల్లె సిడిపిఒగా నాగవేణి



ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె సిడిపిఒగా వై.నాగవేణి గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా తంబళ్లపల్లి నుండి ఆమె బదిలీపై మదనపల్లికు వచ్చారు. మదనపల్లి సిడిపిఒగా పనిచేస్తున్న సుజాత తంబళ్లపల్లికి బదిలీపై వెళ్లారు. పుంగనూరు నుండి ఒకరు, తంబళ్లపల్లె నుండి నలుగురు సూపర్ వైజర్లు ఇ.శ్వేత, ఎం.కళావతి, బి.ధనలక్ష్మి, కె.కుసుమరాణి, రమాదేవి మదనపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిడిపిఒ వై.నాగవేణి మాట్లాడుతూ ఐసిడిఎస్ నియోజకవర్గం పరిధిలో అందరి సూపర్వైజర్లను సమన్వయం చేసుకొని సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించే విధంగా పర్యవేక్షిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు అంగన్వాడీ సెంటర్లను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తామన్నారు. అంగన్వాడీల ద్వారా లబ్ధిదారులకు పౌష్టికాహారం సకాలంలో అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అకాలం.. అందని పరిహారం



8,486 ఎకరాల్లో పంటలకు నష్టం

రూ.11.20 కోట్ల పరిహారానికి నిరీక్షణ

8 నెలలుగా అందని విపత్తు సహాయ నిధి

ఏడాది పాలనలో కూటమి అడుగులు



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

'అందని ద్రాక్ష పుల్లన' అనే సామెత అకాల వర్షాల బారినపడి నష్టపోయిన రైతులకు అనుభవంలోకి వస్తోంది. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి జూన్ 12 నాటికి ఏడాది గడిచింది. ప్రకృతి వైపరీత్యాల బారిన పడిన రైతులకు మాత్రం పరిహారం అందని దుస్థితి దాపురించింది. 2025-26 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో సాగు ఖర్చులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో బాధిత రైతులు కళ్లుకాయలు కాసేలా ఎదురు చూడాల్సి వస్తోంది. వైసిపి హయాంలో ప్రకృతి విపత్తుల బారిన పడిన దెబ్బతిన్న రైతులకు మరో సీజన్ సాగు సమయానికి చెల్లింపులు చేయడంతో పోల్చుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. తమది రైతు ప్రభుత్వమని ప్రచారం చేసుకుంటున్నా రైతులను నిర్లక్ష్యం చేయడం ఏమిటని చర్చ నడుస్తోంది. గతేడాది అక్టోబర్, డిసెంబర్, ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో అకాలవర్షాలు అల్లకల్లోలం సృష్టించాయి. అకాల వర్షాల బారినపడి ఉద్యాన, వ్యవసాయ పంటలు పెద్ద ఎత్తున నష్టపోయాయి. 33 శాతం నిబంధన పేరుతో వేలాది ఎకరాలు పరిహారానికి ఆమడదూరంలో నిలిచిపోవడంతో వేలాది మంది రైతులకు పరిహారానికి అర్హత లభించని పరిస్థితి నెలకొంది.

అకాల నష్టాల పరిహారమేదీ!

కడప, అన్నమయ్య జిల్లాల్లో 2024 అక్టోబర్, డిసెంబర్, ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు 8,486 ఎకరాల్లో ఉద్యాన, వ్యవసాయ పంటలు నష్టపోయాయి. 3,078 మంది రైతులకు చెందిన 5,152 ఎకరాల్లో వరి, మినుము, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. 2024 అక్టోబర్‌లో కురిసిన అకాల వర్షాల బారిన పడిన 1,144 మంది రైతులకు సంబంధించిన 1,901 ఎకరాలకు 1.29 కోట్లు నష్టం వాట్లింది. డిసెంబర్‌లో 1,934 మంది రైతులకు చెందిన 3,250 ఎకరాల్లో 3.26 కోట్లు నష్టం వాటిల్లింది. వెరసి 4.55 కోట్లు నష్టం వాటిల్లింది. అన్నమయ్య జిల్లాలో డిసెంబర్‌లో నెలకొన్న ఫెంగల్ తుఫాన్ బారిన పడిన 2,339 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. సుమారు 1.76 కోట్ల మేరకు నష్టపోయిన సంగతి తెలిసిందే. రూ.6.31 కోట్లు నష్టం వాట్లిల్లింది. 2025-26 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గత పరిహారం చెల్లిస్తే సాగు ఖర్చులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఎదురుచూపులు చూస్తున్న నేపథ్యం కనిపిస్తోంది.



పులివెందులలో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలిస్తున్న బిటెక్ రవి (ఫైల్)

ఉద్యాన పరిహారం తీరిలా..

కడప జిల్లాలో 3,334 ఎకరాల్లో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎన్యూమరేషన్ చేసిన అనం తరం సుమారు రూ.11.20 కోట్ల మేరకు పంట నష్టం వాటిల్లినట్లు ప్రతి పాదనలు అందజేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎనిమిది నెలలు గడిచి పోయినప్పటికీ అకాల వర్షాల బారిన పడిన రైతాంగా నికి నిరీక్షణ తప్పడం లేదు. ఇదేతరహాలో అన్నమయ్య జిల్లాలోని 55.75 ఎకరాల్లో అరటి, టమోటా, బీన్స్, చామంతి వంటి ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. తుఫాన్ వెలిసిన అనం తరం ఉద్యానసిబ్బంది ఎన్యూమరేషన్ చేసి రూ.22.30 లక్షల నష్టం వాటిల్లినట్లు నిర్ధారించి రాష్ట్రప్రభుత్వానికి నివేదించారు. అప్పటి నుంచి సుమారు ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ ఎటువంటి పరిహారం అందని దుస్థితి నెలకొనడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమ వుతోంది.

సీజన్‌లో పరిహారం చెల్లించాలి

గత రబీ సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాల బారినపడి నష్టపోయిన రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పరిహారం అందిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. కరువు మండలంగా ప్రకటించినప్పటికీ ఎటువంటి ఉపయోగమూ లేకుండా పోయింది.

- వీరారెడ్డి, రైతు, అయ్యవారిపల్లి, చాపాడు, కడప.

తక్షణమే ఆదుకోవాలి

గత సీజన్‌లో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి. ప్రభుత్వం సకాలంలో పరిహారం చెల్లిస్తే సాగు ఖర్చులకు ఉపయోగపడుతుంది.

- పద్మనాభం, రైతు, రాయచోటి, అన్నమయ్య.

సకాలంలో పరిహారం అందించాలి

ఫెంగల్ తుఫాన్, ఇతర అకాల వర్షాల బారిన పడిన బాధిత రైతులకు సకాలంలో పరిహా రాన్ని అందించాలి. రబీ సీజన్‌లో నష్టపోయిన రైతులను సత్వరమే ఆదుకోవాలి. ప్రస్తుత ఖరీఫ్ సీజ న్‌లోని సాగుదారులకు అందిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

- డి.దస్తగిరిరెడ్డి. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, కడప.

ప్రతిపాదనలు అందజేశాం

కడప, అన్నమయ్య జిల్లాలో అకాల వర్షాల బారిన పడిన రైతాంగానికి సంబంధించిన నష్టాల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరైన వెంటనే పంపిణీ చేస్తాం

- బి.చంద్రనాయక్, వ్యవసాశాఖ జిల్లా అధికారి, కడప.

ఫీజుల దోపిడీని అడ్డుకోవడంలో డిఇఒ విఫలం

- నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అడ్డుకట్టడంలో విద్యాశాఖాధికారులు విఫలం చెందారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ సర్వేపల్లి అన్నారు. గురువారం రాయచోటి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల పేరుతో దోపిడీకి గురి చేస్తున్నాయని అన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా జిల్లా విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పాఠ్య పుస్తకాలు యూనిఫారం వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలను సీజ్ చేయాలని తెలిపారు. లేనిపక్షంలో జిల్లా డిఇఒ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు అర్హత పరీక్ష పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ వ్యాపారం ముసుగులో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు వేలాది రూపాయలు విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారని అన్నారు. పలు కార్పొరేట్ ప్రయివేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నా పట్టించుకోలేదని మండి పడ్డారు మదనపల్లి ఎంఇఒ ప్రభాకర్ రెడ్డి అనుమతులు ప్రైమరీ పాఠశాలలు లేనప్పటికీ అనధికారికంగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ఇప్పటికైనా డిఇఒ స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆయా మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెడెంట్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయాలకులు అఫ్రిద్, జయ బాబు, గురునాథ్, సతీష్, మదన్, మహేష్, రమణ పాల్గొన్నారు.



డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పేదల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

- సామాజిక తనిఖీ సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధి హామీ బృందం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఉపాధి హామీ చట్టంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు జీవనోపాధిని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని సామాజిక తనిఖీ సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పెద్దకారంపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కమిషనర్ సూచనల మేరకు సామాజిక తనిఖీ సంస్థ డైరెక్టర్ జి.శ్రీకాంత్ పర్యవేక్షణలో సామజిక తనిఖీ బృందం ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ బృందం గ్రామ స్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం గ్రామ ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో వేతనదారుల యొక్క హక్కులు గురించి, సౌకర్యాల గురించి రాజీ లేని అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా కూలీలకు వేతన రేటు గురించి ఎంపిక చేసిన పనుల గురించి, పనుల ప్రాముఖ్యత గురించి తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పిఆర్ఎ ద్వారా మన ఊరు పనితీరులో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులు వాటికైన ఖర్చులను అందరూ తెలుసుకునే విధంగా వాటి గురించి వివరించారు. ఐఇసి సోషల్ ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశం, ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పూర్తి చేసుకునే ప్రతి ఒక్క కుటుంబం రోజువారి వేతనం రూ.307 ఉండేటట్లు చేయడం, తద్వారా వేతన దారుల జీవనోపాధి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చమ్మ, ఉప సర్పంచ్ వెంకటరాజు, ఎంపిటిసి వరదరాజు, ఎపిఒ సాలయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎస్ఆర్‌పిలు, మీరావలి, మూర్తి, లక్ష్మీనారాయణ, కన్నారెడ్డి, డిఆర్‌పిలు ఎ.శివప్రసాద్, జి.సుబ్రమణ్యం, కె.సి.సుబ్బరాయుడు, డి.మల్లి ఖార్జున, ఎం.మల్లిఖార్జున, ఎస్.రవీంద్ర, పి.గంగప్ప, రవి కుమార్, ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బాలిక ఆత్మహత్య బాధాకరం

ప్రజాశక్తి - రాయచోటి

కుటుంబ కలహాలు, ఇతర కారణాల వల్ల బాలిక ఆత్మహత్య చేసుకుంటే టిడిపి నాయకులపై సోషియల్ మీడియాలలో పోస్టులు చేయడం, ఆరోపించడం సంస్కారం కాదు, ఆమె ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టిడిపి నాయకులు మదనమోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మదనమోహన్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండపల్లి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృజన అనే విద్యార్థి ఆత్మహత్యకు కారకులు ఎవరైనా సరే చట్టపరంగా శిక్షించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పోలీసులను ఆదేశించారు అన్నారు. ఇటీవలే విడుదలైన 10 ఫలితాల్లో మంచి మార్కులు సాధించిందని పేర్కొన్నారు. బాలిక ఆత్మహత్యను రాజీకయం చేయరాదని పేర్కొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డిఎస్‌పి మహేంద్ర, క్రైమ్ సిఐ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో డిఎస్‌పి కార్యాలయం ప్రాంగణంలో సాల్ట్‌ఆర్ట్‌తో ముందస్తు ప్రపంచ రక్తదాతల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సాల్ట్‌ఆర్ట్‌ను పర్యవేక్షించిన డిఎస్‌పి మహేంద్ర, సిఐ చంద్రశేఖర్ హెల్పింగ్ మైండ్స్ సభ్యులను అభినందించారు. తదనంతరం డిఎస్‌పి మహేంద్రను హెల్పింగ్ మైండ్స్ బృందం దుశ్శాలువ కప్పి, పూలమొక్క అందించి సన్మానించారు. తమ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బకర్ సిద్దిక్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖను భాగస్వామ్యం చేస్తూ సాల్ట్‌ఆర్ట్ ద్వారా రక్త దాతలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. 14న గుర్రంకొండలో, 15న ములకలచెరువులో రక్తదాన శిబిరాలతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేయడంతోపాటు తమతమ బ్లడ్ గ్రూప్స్ తెలుసుకోవాలని పేర్కొన్నారు. సాల్ట్‌ఆర్ట్ వేసిన యోధ మార్షల్ ఆర్ట్స్ సతీష్ మాస్టరును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మదనపల్లి డిఎస్పి కార్యాలయ పోలీస్ శాఖ సిబ్బంది పద్మనాభం, ప్రసాద్, శంకర్, రాఘవ, రమేష్ హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, సికిందర్, సాంబ, చరణ్, గణేష్, గుణ పాల్గొన్నారు.



డిఎస్‌పికి మొక్కను ఇస్తున్న హెల్పింగ్ మైండ్స్ సభ్యులు

'గొల్లపూడి'ని వరించిన పురస్కారం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: రిటైర్డ్ బ్యాంకు మేనేజర్, ప్రజా చైతన్య స్రవంతి ట్రస్ట్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావుకు తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డు-2025 వరించింది. 2012 నుండి అనేక సమస్యలపైన, సామాజిక సేవలలో ఆయన పోషిస్తున్న క్రియాశీలక పాత్రను టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఈ నెల 14వ తేదీ తెలంగాణ సరస్వతా పరిషత్‌లో ప్రదానం చేయనున్నారు. ఇప్పటికే ఆయన రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు ప్రదానం చేసిన పలు అవార్డులను రెండెంకెల సంఖ్యలో అందుకున్నారు. దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 15 మంది ప్రముఖులను ఎంపిక చేసి వారికి ఐకాన్ అవార్డుతో టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ సత్కరిస్తోంది. మదనపల్లె పట్టణానికి చెందిన గొల్లపూడి తిరుపతిరావు ఉన్నారు. ఆయన పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నారు. పచ్చదనం పెంపొందించడం కోసం, ఏపుగా పెరిగిన చెట్లను విచక్షణ రహితంగా కొట్టివేయడానికి విరుద్ధంగా పోరాడటంతో పాటు సాంస్కృతిక కళలను పది కాలాలపాటు బ్రతికించాలన్న ఆశయంతో సేవలు అందిస్తున్నారు. తిరుపతి రావును పలువురు సీనియర్ సిటిజన్స్, పురప్రముఖులు టిఎస్ఎ.కృష్ణమూర్తి, కె.వెంకట్రమణ, అంజలి ఇందూరి, ప్రజాచైతన్య స్రవంతి, ది టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇరిగేషన్ సిఇగా శ్రీరామచంద్రమూర్తి

- మదనపల్లి ఇఇగా జి.శేషుబాబు నియామకం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి : జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్‌గా పి.శ్రీరామ చంద్రమూర్తి నియమితులయ్యారు. ప్రభుత్వం గురు వారం రాష్ట్రంలోని 10 మంది సీనియర్ ఇంజినీర్లను బదిలీ చేసింది. నలుగురు ఇఇలు, ఐదుగురు ఎస్ఇలు, సిఇలుగా నియమితులయ్యారు. శ్రీశైలం డ్యామ్ ఈస్ట్ విభాగం మెయింటెనెన్స్ సూపరింటె ండెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రామ చంద్రమూర్తిని ప్రమోషన్ కల్పిస్తూ కడప ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్‌గా బదిలీ చేసింది. ఈయనతోపాటు మదనపల్లి ఇన్‌ఛార్జి, తంబళ్లపల్లి ఇరిగేషన్ డివిజన్ డిఇఇ శేషుబాబుకు మదనపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ప్రమోషన్ లభించింది.

'శ్రీసాయి' కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా

ప్రజాశక్తి-రాయచోటి: పట్టణం ఉన్న శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలనికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నుండి అటానమస్ హోదా లభించింది. 2001లో స్థాపితమైన ఈ కళాశాల 25 సంవత్సరాలుగా సాంకేతిక విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తూ వస్తోంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కె.పి.వి.సుబ్బయ్య మాట్లాడుతూ నాణ్యమైన బోధన, పరిశోధన అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సుపై నిరంతర కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. కళాశాలకు ఇప్పటికే ఎన్ఎఎసిబి గ్రేడ్ వచ్చిందని దీని ద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంనుంచి అటానమస్ హోదా అమలులోకి రానున్నదని తెలిపారు. ఈ హోదాతో కళాశాలకు సిలబస్ రూపొందింపు పరీక్షల నిర్వహణ ఫలితాల ప్రకటన, అటానమస్ హోదా ద్వారా పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇండస్ట్రీ ఓరియెంటెడ్ కోర్సులు, నూతన కోర్సులు, పరిశోధనాధారిత విద్యా విధానాలు అమలులోకి తెచ్చే అవకాశముందని పేర్కొన్నారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అటానమస్ గుర్తింపు వల్ల విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాలు శాస్త్రీయ అవగాహన అంతర్జాతీయ ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పటాకులతో సంబరాలు జరుపుకున్నారు.

ఏడాదిలో కూటమి చేసింది శూన్యం : వైసిపి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్: ఏడాది కాలంలో కూటమి చేసిన అభివృద్ధి శూన్యమని, రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కనబడలేదని, స్వార్థంతో అమరావతి డెవలప్మెంట్ జరుగుతుందని, రూ.50 వేల కోట్లు టెండర్ల పిలవడం ఆయన లబ్ధి కోసమేనని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలో ఏలాంటి అభివృద్ధి చేసిన పాపన పోలేదన్నారు. మహిళలపై ఇంత పెద్ద ఎత్తున అత్యాచారాలు జరుగుతుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అక్రమ వసూళ్లకోసం పోటీపడు తున్నారు తప్ప అభివృద్ధి చేయడం లేదని దుయ్యబట్టారు. రాయలసీమకు సంబంధించి హంద్రీనీవా, గాలేరు-నగిరి నిధులకు కోతవేసి కేవలం కుప్పం కు తప్ప మిగితావి ప్రక్కన పెట్టారన్నారు. పి4 గత దేవుడెరుగు ఈ రాష్ట్రంలో ఎ4 అమలవుతుందన్నారు. పి4 అంటే అవినీతి, అరాచకం, అస్మృత పక్షపాతం, అక్రమ వసూళ్లు, అత్యాచారాలని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హరూన్‌బాష, సుగవాసి శ్యామ్, నాయకులు సోని రాజ్ కలీం పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ముఖ్య అతిథి ఆదిత్య రతన్

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-మదనపల్లె

విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని బెంగళూరు ఎత్సుస్ కస్టమర్ రిలేషన్‌షిప్ హెచ్‌ఆర్ మేనేజర్ బి.ఆదిత్య రతన్ అన్నారు. గురువారం స్థానిక మిట్స్ కళాశాలలో ఎక్సప్లిస్-2కె25 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యాపార విజయానికి కస్టమర్ సంతృప్తి ఎంతో కీలకమని, కస్టమర్‌తో దీర్ఘకాలిక సంబంధాలు ఏర్పరచుకోవడమే కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజిమెంట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నేటి పోటీ వ్యాపార ప్రపంచంలో, కస్టమర్ రిలేషన్ అనేది మార్కెటింగ్ రంగంలో అత్యంత కీలకమైన అంశంగా మారిందని తెలిపారు. సంస్థలు తమ కస్టమర్లకు మెరుగైన సేవలను అందించడమే కాకుండా, వారి అభిరుచులు, అవసరాలు, కొనుగోలు ప్రవర్తనలను విశ్లేషించగలిగి కస్టమర్లతో సుదీర్ఘ సంబంధాలు నిర్మించగలుగుతారని పేర్కొన్నారు. మార్కెటింగ్ రంగంలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదువుకునే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రాడ్యుయేషన్ స్థాయి అభ్యర్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న కోర్సు ఎంబిఎ అని, ప్రపంచ దేశాలలో ఏ కంపెనీ అయిన కూడా ఎంబిఎ గ్రాడ్యుయేట్ అవసరమని, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, ప్రభుత్వ రంగం, ఇన్సూరెన్స్ మొదలైన ఎన్నో రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ కల్పన, విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి పాల్గొన్నారు.

తహశీల్దారుగా కె.కిషోర్ కుమార్‌రెడ్డి



ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె తహశీల్దారుగా కె.కిషోర్ కుమార్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ధనుంజయులు కురబలకోట మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజల అర్జీలను స్వీకరిస్తూ వారి సమస్యలపై విఆర్‌ఒలను సమన్వయం చేసుకొని పని చేస్తామన్నారు. ప్రజలు సైతం తమకు సహకరించాలని వారి వద్ద ఉన్న ఆధారాలతో వస్తే సత్వర న్యాయం అందించేందుకు పని చేస్తామని స్పష్టం చేశారు. మండల పరిధిలో ఆక్రమణలపై దృష్టి సారించి తొలగిస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

17న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో పట్టణంలోని బోస్ నగర్‌లో ఉన్న శ్రీ షిరిడీ సాయి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 17న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెట్రో ల్యాబ్స్, అపోలో ఫార్మసీ, ఎస్‌బిఐ కార్డ్స్, హీరో మోటా క్రాప్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువకులు కింది ఉద్యోగా మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు కింద తెలుపబడిన లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ లింక్: https://naipunyam. ap.gov.in/user-registration మరిన్ని వివరాలకు 9177143181, 955010 4360, 8897776368లలో సంప్రదించాలన్నారు.

మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించిన డిఆర్ఒ

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణంలో గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ప్రాజెక్ట్) డైరెక్టర్ కార్యాలయాన్ని డిఆర్ఒ మధుసూదన్ రావు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరమైన సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో భాగంగా కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన మహిళ స్వశక్తి భవనంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఒ గురువారం ఉదయం 11:30 గంటలకు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు మెప్మా ప్రాజెక్టు ఆఫీసు వైయస్సార్ కడప జిల్లా నుండి పరిపాలన సాగుతుండేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి మెప్మా కార్యక్రమాలను కూడా ఈ జిల్లా నుండి జరుగుతాయని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.వాసుబాబు మాట్లాడుతూ మెప్మా ఆఫీసు ఇక్కడకు రావడం వలన పట్టణంలోని పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఏర్పడిందని, ఈ మేరకు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు అమలు చేయాలని మెప్మా సిబ్బందికి సూచించారు. కార్యక్రమములో రాయచోటి, మదనపల్లె, రాజంపేట మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మెప్మా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిఆర్ఒ



విద్యా సామగ్రిని చూపుతున్న విద్యార్థులు

విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రం కలకడలోని ఆదర్శ పాఠశాలలో సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల టిడిపి మండల అధ్యక్షులు పొత్తూరి ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ మలం షావలి తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా పాల్గొన్నట్లు తెలి పారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అబ్దుల్‌రహీం, ఆదర్శ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కోటా రమేష్ నాయుడు, కలికిరి మార్కెటింగ్ యాడ్ కమిటీ డైరెక్టర్ ముబారక్‌అలీ, మాజీ ఎంపిటిసిలు చంద్రమోహన్, వెంకటరత్నం, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కమలనాథ, కలకడ టౌన్ ఇన్‌ఛార్జి వై.జిలానిబాషా, నాయకులు జాఫర్ హుస్సేన్, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు. **చిన్నమండెం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టూడెంట్ కిట్లను రాష్ట్ర రవా ణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, గ్రామపెద్దలు, తల్లి దండ్రులు, పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొని నిశ్చల్ నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడిగా రెడ్డయ్య బాధ్యతలు

ప్రజాశక్తి-వీరబల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె.రెడ్డ య్య గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. రామనపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న రెడ్డయ్య ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న రెడ్డయ్య రెడ్డివారిపల్లెకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు, ప్రజల సహకారంతో విద్యార్థులు మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.

వలస పక్షులను తిరగనివ్వం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : తంబళ్లపల్లెలో వైసిపి వలస పక్షులను తిరగనివ్వబోమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. తంబళ్లపల్లెలో విజయోత్సవ ర్యాలీ అనంతరం రోడ్ షోలో పెద్దిరెడ్డి ఫ్యామిలీపై ధ్వజమెత్తారు. బ్రిటీష్ వారికంటే ఘోరంగా తంబళ్లపల్లెను దోచుకున్నారని ఆరోపించారు. మల్ల య్య కొండ మూలవిరాట్, ఇసుక, భూములు సహా ఐదేళ్లలో దోచుకున్నదంతా రికవరీ చేస్తామన్నారు. తంబళ్లపల్లెను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

నేడు సూర్యఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి-పుల్లంపేట : ప్రధానమంత్రి సూర్య సూర్యఘర్ యోజన పథకంపై శు క్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పుల్లంపేట విద్యుత్ శాఖ ఎఇ కుమార్‌నాయుడు తెలిపారు. ఈ సదస్సులను పుల్లంపేట శ్రీనివాస కల్యాణ మండపంలో సాయంత్రం 4గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట విద్యుత్ శాఖ ఇఇ ఎన్.రాజశేఖర్‌రెడ్డి పాల్గొంటున్నారని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని సోలార్ విద్యుత్‌పై ఉన్న సందేహాలను తీర్చేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, నెట్ క్యాంప్ సోలార్ సిబ్బంది పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

టిబి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

టిబి రహిత సమాజం కోసం కృషి చేద్దామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ, టిబి పర్యవేక్షకులు ప్రభాకర్ పేర్కొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు.. గురువారం అమ్మచెరువు మిట్ట లోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో టిబి వ్యాధిపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ టి. బి.ముక్త్ భారత్ అభియాన్ వంద కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగ్రతాగు వారిని, మద్యం సేవించు వారిని, గతంలో టిబి జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్ఐవి పాజిటివ్ వారిని, బిఎంఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని, దీర్ఘకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి గళ్ళ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అందులో ఎవరైనా పాజిటివ్ వచ్చినట్లైతే ఆరునెలల చికిత్స ఉచితంగా అందిస్తామన్నారు. చికిత్స సమయంలో పౌష్టికాహార నిమిత్తం రోగి ఖాతాలో రూ.1,000 జమ చేస్తారని చెప్పారు.కార్యక్రమంలో వెలుగు సోషియల్ వర్కర్ గీత, ప్రిన్సిపల్ లీనా కుమారి, టి.బి. యూనిట్ సిబ్బంది సుశీల, వనజ, ఆశ్రమ ఎఎన్ఎం గీత, కోళ్లబైలు ఎఎన్ఎంజ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానం..రంగసముద్రం రోడ్డు

- మరమ్మతులు చేయాలని ప్రజల వేడుకోలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట


బురదమయంగా ఉన్న రోడ్డు

పట్టణంలోని రంగసముద్రం రోడ్డులోని ప్రభుత్వ పశు వైద్యశాల సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డు అధ్వానంగా తయారైంది. వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా పూర్తిగా గుంతలు ఏర్పడి బురదమయంగా మారిపోయింది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు బారిన పడే అవకాశం ఆందోళన చెందుతున్నారు. వృద్ధులు, చిన్నారులు రోడ్డుపై జారి పడి గాయాలపాలవుతున్నారని పేర్కొన్నారు. ఈ రోడ్డుపై వాహనాదారులు వెళ్ళాలంటే భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో రోడ్డు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఆర్ అండ్‌బి అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు రోడ్డు మరమ్మత్తులు చేయించి, ప్రజలకు రాకపోకలకు సలభతరం చేయాలని కోరుతున్నారు.

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) రాజంపేట

I.A.No : 553/2023
O.S.No : 202/2023

పోలిన మణికుమార్ S/o జయరామయ్య, R/o జెట్టివారి పల్లె (గ్రా), నగిరిపాడు (పోస్టు), చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్. ...వాది

V/s

పోలిన రేణుక, W/o మణికుమార్, R/o S.V.నగర్, రాజం పేట టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్. ...ప్రతివాది

సమను

పై దావాలో పిటీషనర్/ వాది, దావా షెడ్యూలు ఆస్తి పైన భాగ పరిష్కార నిమిత్తమై షెడ్యూలు ఆస్తిని రెండు సమభాగాలుగా వేరు చేసి అందులో ఒక భాగమును వాదికి చెందులాగున ప్రిలిమినరీ డిక్రీ దయచేయుటకు గానూ.. అలాగే ప్రతివాది సదరు డిక్రీని ఆమోదించని యెడల ఫైనల్ డిక్రీ ద్వారా భాగ పరిష్కారము చేసుకొనులాగున డిక్రీ దయచేయమని పై కోర్టు నందు వాది, పై దావా దాఖలు చేసియున్నారు. అలాగే సదరు దావా షెడ్యూలు ఆస్తిని కేసు ఫైనల్ అయ్యేవరకు ఎవరికీ పరాధీనము చేయకుండా ఉండు లాగున దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి అభ్యంతరములు ఉన్నయెడల 25.06. 2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు నేరుగా హాజరై మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. అట్లు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By order of the Court//

A. వెంకటరామరాజు, B.Com., B.L.,
న్యాయవాది,
రైల్వే కోడూరు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పార్టీ అని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ప్రతి కుటుం బానికి న్యాయం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలలో కలసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ప్రతి కార్యకర్త వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రాజంపేట అభివృద్ధే తన లక్ష్యమని, వైసిపినే తమకు ప్రత్యర్థి అని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పోరాడాల్సింది వైసిపి అరాచకాల పైనేనని, తాను ఎల్లప్పుడు టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యకర్తలు వైసిపి కుట్రలో భాగస్వాములు కావద్దని సూచించారు. వైసిపి ప్రభుత్వంలో నష్టపోయిన ప్రతి కార్యకర్త సమస్య పరిష్కరించడం తమ బాధ్యత అన్నారు. ఇసుక ఉచితంతో ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. దీపం పథకంతో మహిళలకు, తల్లికి వందనంతో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని తెలిపారు.త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌రాజు, మాజీ మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, తలిశెట్టి రమేష్, రామ్ నగర్ నరసింహ, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి:** స్థానిక టిడిపి కార్యాలయం, అమర్నాథ్‌రెడ్డి భవన్‌లో టిడిపి మండల అధ్యక్షులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం లోనే సిఎం చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒకటి తర్వాత ఒకటి నెరవేరుస్తూ ప్రజాభిమానం చూరగొం టున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగభూషణరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాస్‌వర్మ, నాయకులు అగస్త్రీశ్వర్, వైజాగ్‌బాషా, తిప్పారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ రాంబాబు, సిద్దు, ఎపి రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నాయకులు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పరిపాలనలో రాష్ట్రం అప్పులలో కూరుకుపోయి, ప్రజలపై మోయలేని భారాలు మోపారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజన్న, మల్లికార్జున, మునిరత్నం, శ్రీపతి, రమణ, సుధాకర, విజయ్, ఐ టిడిపి సురేష్, షఫీ, ఖాసింఖాన్, సర్పంచ్ పాపులమ్మ పాల్గొన్నారు. **వీరబల్లి :** రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం సూపర్ సిక్స్ పథకం ద్వారా లబ్ధి పొందు తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండలం కేంద్రంలోని బస్టాండులో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, కూటమి ప్రభుత్వానికి అధికారంలోకి తెచ్చిన ప్రజలు సంతోషంగా ఉండాల న్నారు.


రాజంపేట : జగన్‌మోహన్‌రాజు కేకు తినిపిస్తున్న టిడిపి నాయకులు

ఏడాది పాలనలో కుటుంబ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకుడు రెడ్డప్పరెడ్డి, జనసేన పార్టీ యువ నాయకుడు గుగ్గిళ్ళ వెంకటేష్, కల్లూరి రామ్మోహన్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సంద ర్భంగా టిడిపి ఇన్‌ఛార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి కుమారుడు సాయివికాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో విజయోత్సవ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు.టిడిపి జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి కూటమి నాయకులకు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి మురళీధర్‌గౌడ్, సూరపరాజు సుబ్బరాజు, కట్ట బాలాజీ, మల్లికార్జునరెడ్డి, టివి.రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కొప్పరపు అరవింద్, అనిత దీప్తి, రవికుమార్ రాజు పాల్గొన్నారు. **మదనపల్లె :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయి సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనయుడు జునైద్ అక్బరీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నవీన్ చౌదరి, ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి, డాన్స్ రెడ్డి, బిల్డర్ రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ, జాఫర్ ఉన్నిషా, భారతీ య నాయుడు, విజయమ్మ, హసీనా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చి హామీలను నెరవేర్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని లక్కిరెడ్డిపల్లె మండల టిడిపి ఇన్‌ఛార్జి యనుమల మదన్ మోహన్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు తోపురెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి మద్దతుగా ప్రభుత్వ పాఠశాల చదువు కున్నటు వంటి విద్యార్థులకు స్కూల్ కిట్లు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, వాటర్ బాటిల్, స్కూల్ యూనిఫామ్ అందించినట్లు తెలిపారు. **రామాపురం :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రోడ్డు రవాణా అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసిన సందర్భంగా కేక్ కట్ చేసుకుని వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్రాంరెడ్డి, ఎంఎల్ వెంకటరామిరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి , దేవదర్శన్‌రెడ్డి, అంజనారెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ, సహదేవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనకాయలను సద్వినియోగం చేసుకోండి : ఆర్‌జె


నిమ్మనపల్లి : రైతులకు వేరుశనగ విత్తనకాయలను అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు రైతుల పక్షాన నిలబడుతూ, రైతుల సమస్యలను పరిష్కరిస్తూ రైతుల పక్షపాతిగా నిలు స్తున్నారని అన్నారు. మండలంలోని రాచవేటివారిపల్లి రైతు సేవ కేంద్రం వద్ద ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న వేరుశనగ విత్తనకాయలను స్థానిక సర్పంచ్ సుబ్రమణ్యం, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రైతు లకు 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను సకాలంలో అందిస్తోందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తూ, వరి ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేస్తూ వారికి నగదన కూడా సకాలంలో చెల్లించిం దన్నారు. ప్రస్తుతం మామిడి రైతులకు కూడా తోతాపురి రకానికి రూ.4లను ప్రభుత్వం భరిస్తూ రూ.12 లకు వ్యాపారస్తుల నుంచి కొనుగోలు చేస్తుంద న్నారు. జూన్ నెలలో రైతులకు పిఎం కిసాన్ నిధులు రూ.2వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5వేలు జత చేసి మొత్తంగా రూ.7వేలు అందించనున్నట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ నుంచి సిఎం చంద్రబాబు వరకు రైతే రాజు అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో రైతుల కూలీలను తగ్గించడానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడానికి ప్రణాళికలు రూపొం దిస్తున్నట్లు వివరించారు. రైతులు వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పంటను సాగు చేయాలన్నారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు సర్పంచ్ సుబ్రమణ్యం, శంకర, చక్రపాణిరెడ్డి, శివ, గోపాల్, పంచాయతీ కార్యదర్శి మారప్ప, వ్యవసాయ సహాయకులు మణికంఠ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ఖరీఫ్ సీజనుకుగాను మండలంలోని రైతులకు సబ్సిడీ వేరుశనగకాయలను సచివాలయ వ్యవసాయ అధికారి రాజేంద్ర, టిడిపి నాయకులు గంజిమోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రైతులకు సకాలంలో సబ్సిడీ రుణాలు, సబ్సిడీ విత్తనాలు అందజేస్తుందన్నారు. అనంతరం సచివాలయ వ్యవసాయ అధికారి రాజేంద్ర మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ఈనెల 20న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రైతులందరూ తమ పరిధిలోనే రైతు సేవా కేంద్రాలలో ఇకెవైసి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిర్ హుస్సేన్, దేగానిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఆదినారాయణ, దొరస్వామిరెడ్డి, నసీర్, ప్రభాకర రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం


కలకడలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-కలికిరి

మండల కేంద్రం కలికిరిలోని ఒకటి, రెండు సచివాలయ పరిధిలోని మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు సామూహికంగా అక్షరాభ్యాసం కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుంధతి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పూర్తి చేసుకున్న పిల్లలకు ఆరు రకాల అభివృద్ధి జరగడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఆటపాటల ద్వారా విద్యను అందిం చడం ద్వారా వారికి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. సామాజికంగా, భావోద్వేగ సృజ నాత్మక అభివృద్ధిలో బిడ్డ భవిష్య త్తు బావి భారత పౌరులుగా మంచిగా ఎదగటానికి అంగన్వాడీ విద్య అవసర మని భావించి ఈ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్తలు, మూడేళ్ల పూర్తయిన పిల్లలు, తల్లులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని బోయపాలెం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త శివరంజిని ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐసిడి స్ సూపర్ వైజర్ కె.రాణి, ఎంఎస్‌కె పావని, ఎడబ్ల్యూటి చరిత పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 3 సంవ త్సరాలు వయస్సు నిండిన చిన్నారులకు ఆయా అంగన్వాడీ పరిధిలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్నారుల భవితకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని కేతరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేసినట్లు అంగ న్వాడీ కార్యకర్త సరోజనమ్మ తెలిపారు. రైల్వే కోడూరు పుల్లంపేట మండలం దళవాయిపల్లి పంచాయతీలోని కేతరాజు పల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలక్షుమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిం చామని తెలిపారు. కార్యక్రమంలో హెల్పర్ నాగమణి, పిల్లల తల్లులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** పూర్వ ప్రాథమిక విద్యా పటిష్టతల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్ కుసుమ రాణి, ధనలక్ష్మి లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మదనపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ నాగవేణి సూచనలతో గురువారం దిగువ పల్లిలోని అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ కార్యకర్తలు, సిఆర్‌పి లతో కలసి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు సుధాకర, అంగన్వాడీ కార్యకర్తలు గీత, పర్వీన్, రాజమ్మ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 71 అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు సిడిపిఒ భాగ్యమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ సెప్టెంబర్ మాసానికి మూడు సంవత్సరాలు పూర్తయ్యే పిల్లలకు కూడా ప్రీస్కూల్ ఎన్‌రోల్‌మెంట్ చేయించి వారందరి చేత అక్షరా భ్యాస కార్యక్రమం చేయించడం జరిగిందన్నారు. ప్రీస్కూల్ ప్రాముఖ్యత, సిలబస్, పిపి1, పిపి2 పుస్తకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో సూపర్వైజర్ జి.హిజాద్ ప్యారీ, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తంబళ్లపల్లి సిడిపిఒ సుజాత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం తంబళ్లపల్లి మేడ్జ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమణమ్మ చంద్ర కాంతమ్మ నాగలక్ష్మి, ఉమాదేవి, సరస్వతమ్మ, కళావతి పాల్గొన్నారు. **పీలేరు:** పట్టణంలోని ఎర్రంరెడ్డి గుట్ట అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్రమాలు పిల్లల ప్రాథమిక విద్యాభ్యాసానికి బలమైన పునాది వేసే కార్యక్రమాలుగా ఉండేలా రూపొందించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ-స్కూల్ శాతాన్ని పెంపొందించడంతో పాటు, చిన్నారులకు గణితం, భాషా పాఠాలు, సామాజిక నైపుణ్యాలపై అవగాహన కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.చిన్నమ్మ, కళావతి, లక్ష్మీ దేవి, శాంత, గౌసున్నిసా, స్వర్ణ, సాహితీ, అఖిల, లీల తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సంద ర్భంగా పిల్లలకు చిన్న బహుమతులు, పాఠ్యసామగ్రి పంపిణీ చేసి వారిలో ఉత్సాహాన్ని పెంపొంది ంచారు. గ్రామస్థులు, తల్లి దండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.


కలికిరి : సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు

మహారాజశ్రీ అయిదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు : రాయచోటి

A.S.No. 6/2025

ఎ.జయమ్మ, W/o క్రిష్ణయ్య, వయస్సు 53 సం.లు, హిందూ, వాల్మీకి స్ట్రీట్, పాత రాయచోటి, రాయచోటి టౌన్ మరియు మండలము, అన్నమయ్య జిల్లా మరియు ఇతరులు. ...అప్పిలెంట్స్

Vs

R8. హరిప్రసాద్, S/o Late సుబ్బయ్య, వయస్సు 43సం॥, హిందు, R/o. D.No.71/33, పాత రాయచోటి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా.
R9. గొల్లపూరి పార్వతి, W/o రామచంద్ర, వయస్సు 55 సం॥, R/o కొత్తపేట, రాయచోటి మున్సిపాలిటి, అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంట్స్ **R8, R9**

నోటీసు

పై దావాలో Appellents 8వ, 9వ రెస్పాండెంట్స్ అయిన మీ మీద మరియు ఇతరులపై అపిల్ దాఖలు చేసి యున్నారు. పై Appeal నందు 8వ రెస్పాండెంట్ హరిప్రసాద్ మరియు 9వ రెస్పాండెంట్ జి.పార్వతి అయిన మీరు 20.06.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో స్వయముగా గాని లాయరు ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్నచో మనవి చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

కె. ఈశ్వరయ్య, M.Com., B.L.,
టి.వి.రమణ, B.A.,B.L.,
అప్పిలెంట్స్ తరపున న్యాయవాదులు, రాయచోటి.


గోపిదిన్నె గ్రామంలో పర్యటిస్తున్న ఎమెమల్యే ద్వారకనాథ్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అందుకే పర్యటనలు సాగిస్తున్నానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తంబళ్లపల్లె, గోపిదిన్నెలో పర్యటించారు. గోపిదిన్నె పంచాయతీ చెరువుముందరపల్లెలో వైసిపి నాయకులు సిద్ధారెడ్డి కుమారుడు శివారెడ్డి, మంజుల నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన నూతనంగా నిర్మించిన ఎస్ఎల్‌వి కల్యాణ మండపాన్ని సందర్శించారు. ప్రజలకు అందుబాటులో అధునాతన సౌకర్యాలతో కల్యాణ మండపాన్ని నిర్మించారని యజమాని రమణారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, శివారెడ్డి, ఆంజనేయరెడ్డి, రఘురాంరెడ్డి, గంధర్వారెడ్డి, సోమశేఖర్, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

మునగ సాగుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-వీరబల్లి : మునగసాగు అధిక దిగుబడి ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి మేలని జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున తెలిపారు. గురువారం మండలంలోని వెలుగు కార్యాలయంలో మునగ సాగు పైన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబల్లి, కెవిపల్లి మండ లాలలో ఒక మండలాన్ని మోడల్ మండలంగా ఎంపిక చేయడం జరిగింద న్నారు.మండలంలో వంద ఎకరాల్లో మునగను సాగు చేసి, మండలాన్ని మోడ ల్‌గా తీసుకొని మునగ ప్రోసిడింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మునగ రైతులకు కావసిన అన్నిరకాల సహకారం పెరియాకులం లోని మునగ వ్యవసాయ సంస్థల ద్వారా అందిస్తామని తెలిపారు. మునగ ఆకులతో సుమారు 100 రకాల ఆహార పదార్థాలు తయారై విదేశాలలో మంచి గిరాకీ ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎపిఎం ఖాదర్‌వలి, సిసిలు సుధాకర్, నాగేంద్ర ,రైతు సమాఖ్య మండల యాంకర్ పర్సన్ అనిత, రాజు, మరియమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ నాగార్జున

క్రైం కార్నర్


నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

కిడ్నాప్ కేసులో ఆరుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -కలకడ

కిడ్నాప్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడలోని గుర్రంకొండ రోడ్డులో నివాసమున్న ఎలమంద కైరున్ కుమారుడు సైదలి తన చెల్లెలు గత నాలుగు సంవత్సరాల క్రితం రాయచోటికి చెందిన ఖాజాకు ఇచ్చి వివాహం చేసినట్టు తెలిపారు. పెళ్లయిన అనంతరం రూ.10లక్షలతో ఖాజా, సైదలి కలసి ఆర్థిక లావాదేవీలతో వ్యాపారాలు చేసినట్లు తెలిపారు. ఇటీవల సైదల్లి మృతి చెందడంతో ఆర్థిక లావాదేవీల కోసం ఇచ్చిన రూ.10లక్షలు ఇవ్వకపోవడంతో ఖాజా తరచూ సైదలి కుటుంబంతో గొడవ పడేవారని తెలిపారు. సైదల్లి తమ్ముడు జాఫర్ వల్లి కువైట్ నుంచి ఇండియాకు రావడంతో అతనిని ఖాజా డబ్బు చెల్లించాలని అడగడంతో, తనకున్న ఇంటిని అమ్మి అప్పు తీరుస్తానని చెప్పాడని అన్నారు. విసుగు చెందిన ఖాజా సైదిలీ కుమారుడు అనిఫ్అలీని కిడ్నాప్ చేశాడు. ఈ కేసులో నిందితులైన రాయచోటిలోని కొత్తపల్లికి చెందిన షేక్‌ఖాజా, షేక్ సుహేల్, షేక్ షబ్బీర్,షేక్ అసాద్ అక్రమ్,షేక్ మహమ్మద్ హుస్సేన్, షేక్ ఫాజిల్‌ను కలకడ క్రాస్‌లో పట్టుకుని అరెస్టు చేసి వాల్మీకిపురం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల పరిధిలోని వేపూరికోట పంచాయతీ ఆవులువారిపల్లి క్రాస్ సమీపంలోని జాతీయ రహదారిలో గురువారం మధ్యాహ్నం ఇనుప పైపు లోడుతో వెళుతున్న లారీ, టమోటా లోడుతో వెళ్తున్న వ్యాను ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న ఇనుప భారీ పైపులు వ్యాన్‌పై పడడంతో వ్యాన్‌లో ఉన్న రైతు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు.. బి. కొత్తకోట మండలం పాత కురవపల్లికి చెందిన రైతు రాజన్న (56) తను సాగుచేసిన టమోటాలను బొలోరో వాహనంలో ములకలచెరువు మండల కేంద్రంలోని టమోటా మార్కెట్‌కు వెళు తుండగా, హైదరాబాదు నుంచి మధురైకి భారీ పరిమాణము గల ఇనుప పైపులు లోడుతో వెళ్తున్న లారీ వేపూరు కోట పంచాయతీ ఆవులు వారి పల్లి క్రాస్ వద్ద ఎదురుదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంల్లో రైతు రాజన్న అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనంలో ఉన్న పాత కురవపల్లికి చెందిన మరో వ్యక్తి రామచంద్రచ బులోరో వాహనం డ్రైవర్ గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జాతీయ రహదారిలో రోడ్డు కట్టంగా వాహనాలు పడిపోవడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఎస్ఐ నరసింహుడు కేసు నమోదు చేసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజన్న మృతదేహాన్ని మదనపల్లి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడ్డ వారిని స్థానిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

రోడ్డు ప్రమాదంలో మరొకరు..

పీలేరు: రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన కెవిపల్లి మండల పరిధిలోని మహల్ రాసపల్లి వద్ద చిత్తూరు – కడప జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. కెవిపల్లి పోలీసుల కథనం మేరకు వివరాలు.. కలకడ మండలం, బాలయ్యగారిపల్లి పంచాయతీ, ఎర్రయ్యగారిపల్లికి చెందిన ఆరిపుల్లా(40) ద్విచక్ర వాహనంపై పీలేరుకు వెళుతూ ఎదురుగా వస్తున్న ఐచర్ లారీని తప్పించబోయి ఆ ప్రక్కనే ఎదురుగా వస్తున్న ఫార్చ్యూ న్ వాహనం ఢీకొన్న ప్రమాదంలో అతను ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కెవి పల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.